క్లుప్తంగా

వేడుకలకు ముస్తాబైన చౌడమ్మ గుట్ట

నవాబుపేట: మండల కేంద్రంతో పాటు యన్మన్‌గండ్ల, దాయపంతులపల్లి, రుక్కంపల్లి, సీతమ్మతండా, తూక్యతండా గ్రామాల ప్రజలు సాముహికంగా నిర్వహించే బోనాల వేడుకకు యన్మన్‌గండ్ల చౌడమ్మ గుట్ట ముస్తాబైంది. బుధవారం నిర్వహించే వేడుక కోసం గ్రామ పెద్దలు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు నారాయణ, లక్ష్మయ్య, భాస్కర్, తిరుమలయ్య తదితరులు తెలిపారు.

డీసీసీబీ చైర్మన్‌కు సన్మానం



స్టేషన్ మహబూబ్‌నగర్: డీసీసీబీ చైర్మన్‌గా ఎన్నికై బాధ్యతలు చేపట్టిన మామిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డిని మంగళవారం పాలమూరు రెడ్డి సేవా సమితి ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. రైతులకు మరింత మెరుగైన సేవలు అందించాలని కోరారు. కార్యక్రమంలో సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు తూము ఇంద్రసేనారెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజేందర్‌రెడ్డి, కోశాధికారి మల్లు నర్సింహారెడ్డి, ప్రచార కార్యదర్శి సురేందర్‌రెడ్డి, కోటేశ్వర్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి. రాజేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బోనాల పండుగకు సరుకుల పంపిణీ

నవాబుపేట: మండల కేంద్రంలో రెండు రోజుల పాటు జరిగే బోనాల ఉత్సవాలకు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నర్సింహచారీ సరుకులు పంపిణీ చేశారు. 1200 కుటుంబాలకు పిండి, ఆయిల్‌తో తదితర 9 రకాల వస్తువులు అందించారు. దాదాపుగా రూ. 3 లక్షలు ఇందుకోసం ఖర్చు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నర్సింహచారీని ప్రముఖులు, ప్రజలు అభినందించారు. సుధాకర్, విశ్వనేత్ర, ఆంజనేయులు, నిరంజన్ తదితరులు ఉన్నారు.

మెరుగైన విద్య అందించాలి

రాజాపూర్: ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థులే ఎక్కువగా ఉంటారని.. వారికి మెరుగైన విద్య అందజేయాల్సిన అవసరం ఉందని రంగారెడ్డిగూడ మాజీసర్పంచ్ జనంపల్లి శశికళారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కల్లేపల్లి, బీబీనగర్, నాన్‌చెరువుతండా, ఈద్గాన్‌పల్లి గ్రామాల ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి అందించిన షూలను పంపిణీ చేశారు. మండల అధ్య క్షుడు కృష్ణయ్య, శివకుమార్, వెంకట్‌రెడ్డి, భర త్, శ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రిన్సిపాల్‌గా నూర్జహాన్

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: పాలమూరు యూనివర్సిటీ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్‌గా నూర్జహాన్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఆమె ప్రస్తుతం రసాయనశాస్త్రం డిపార్ట్‌మెంట్‌కు బోర్డ్ ఆఫ్ స్టడీస్ మెంబర్‌గా కొనసాగుతున్నారు. గతంలో ప్రిన్సిపాల్‌గా పనిచేసిన సుజాత డిప్యుటేషన్ పీరియడ్ ముగియడంతో సొంత యూనివర్సిటీకి వెళ్లనున్నట్లు సమాచారం. కాగా నూర్జహాన్‌కు పీయూ ఒప్పంద అధ్యాపకులు శుభాకాంక్షలు తెలిపారు. రవికుమార్, భూమయ్య, అర్జున్, ప్రభాకర్‌రెడ్డి, ఈశ్వర్, సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

భారీ వర్షానికి మ్యాన్‌హోల్ బ్లాక్

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: భారీ వర్షం కారణంగా మంగళవారం రాత్రి పద్మావతీకాలనీలోని ఎస్‌బీఐ బ్రాంచ్ సమీపంలో మ్యాన్‌హోల్ బ్లాక్ అయ్యింది. చుట్టుపక్కలవారు మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో ఆయన అక్కడికి వెళ్లి యుద్ధ ప్రాతిపదికన బాగు చేయాలని సిబ్బందికి తగు సూచనలిచ్చారు. అంతకుముందు 21వ వార్డు, 31వ వార్డు పరిధిలో పలు ప్రాంతాల్లో పర్యటించారు. హైమాస్ట్ లైట్లను ప్రారంభించారు. వైస్‌చైర్మన్ షబ్బీర్‌అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విగ్రహాల ప్రతిష్ఠ

దేవరకద్ర: మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్ కాలనీలో నూతనంగా నిర్మించిన ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయంలో బుధవారం విగ్రహాల ప్రతిష్ఠ నిర్వహించనున్నారు. ఈ మేరకు భారీ ఎత్తున ఏర్పాట్లను పూర్తిచేశారు. మూడు రోజులుగా పూజలు నిర్వహిస్తున్నారు. ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి హాజరు అవుతారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

పీయూ అధ్యాపకుడికి డాక్టరేట్

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: పాలమూరు యూనివర్సిటీ కామర్స్ విభాగంలో అధ్యాపకుడిగా పనిచేస్తున్న వెంకటేశ్‌ను ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ లభించింది. ఈ సందర్భంగా ఆయనను పీయూ రిజిస్ట్రార్ మధుసూదన్‌రెడ్డి, కంట్రోలర్ రాజ్‌కుమార్, ప్రిన్సిపాల్ చంద్రకిరణ్ అభినందించారు.

అధ్యాపకులను క్రమబద్ధీకరించాలి..

పీయూలో ఒప్పంద పద్ధతిలో పనిచేస్తున్న అధ్యాపకులను వెంటనే క్రమబద్ధీకరించాలని కోరుతూ నాయకులు రిజిస్ట్రార్ మధుసూదన్‌రెడ్డికి మంగళవారం వినతిపత్రం అందజేశారు. రవికుమార్, భూమయ్య, అర్జున్ పాల్గొన్నారు.

అమ్మా బైలెల్లినాదో..



కొమిరెడ్డిపల్లిలో బోనాల ఊరేగింపు



జానంపేటలో బోనాలతో ఆలయానికి వెళ్తున్న మహిళలు

సాక్షి నెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా పలు మండల కేంద్రాలు, గ్రామాల్లో మంగళవారం బోనాల వేడుక వైభవంగా నిర్వహించారు.

■ జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని పాతబజార్ నల్లచెరువు పోచమ్మ బోనాలు, శ్రీనివాసనగర్‌లో మైసమ్మ బోనాలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు ఆకట్టుకున్నాయి.

■ భూత్పూర్, రాజాపూర్ మండల కేంద్రంతో పాటు కుచ్చర్‌కల్, రాయపల్లి, ముదిరెడ్డిపల్లి, ఖానాపూర్, దోండ్లపల్లి, రంగారెడ్డిగూడ, ఈద్గాన్‌పల్లి, మల్లేపల్లి తదితర గ్రామాల్లోనూ, మిడ్జిల్ మండల పరిధిలోని రాణీపేట్, వాడ్యాల్, చిలేవేరు, అయ్యవారిపల్లి, మున్ననూర్ గ్రామాల్లో మంగళవారం పోచమ్మ, కోటమైసమ్మ బోనాల పండుగ నిర్వహించారు. ఓ వైపు వర్షం కురుస్తున్నా వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. మిడ్జిల్‌లో ఆయా గ్రామాల్లో వేడుకల్లో తహసీల్దార్ రాజునాయక్, ఎస్‌ఐ శివనాగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

■ మూసాపేట, అడ్డాకుల మండలాల్లోని గ్రామాల్లో వైభవంగా వేడుకలు నిర్వహించారు.

■ చిన్నచింతకుంట ముచ్చింతల పాడు వేడుకల్లో గ్రామస్తులు తిరుపతిరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, మైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బాదేపల్లిలో బోనాలతో ఊరేగింపుగా వస్తున్న భక్తులు



రాయపల్లిలో..



భూత్పూర్‌లో..



రాణిపేటలో..

అద్దె వాహనాలు ఏర్పాటు చేసుకోవాలి

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): జిల్లా బీసీ సంక్షేమ శాఖలో అద్దె వాహనాలను ఏర్పాటు చేసుకోవాలని.. తెలంగాణ ఫోర్ వీలర్స్ డ్రైవర్స్ హైర్ వెహికిల్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ ఖాదర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగవారం బీసీ సంక్షేమాధికారి ఇందిరకు వినతి పత్రం సమర్పించారు. కొందరు అధికారులు బినామీల పేరుతో సొంత వాహనాలను ఏర్పాటు చేసుకుని తమ లాంటి వారికి ఉపాధి లేకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయం చేయాల ని కోరారు.

పత్తి పంటను కాపాడుకోండి



రాజాపూర్: పత్తిపంటను అధిక వర్షాల నేపథ్యంలో ఆకుముడత పురుగు, రసంపీల్చే, కాయతొలుచు పురుగులు ఆశిస్తాయని.. వాటి నుంచి కాపాడుకొనేందుకు టాయోడికార్బ్‌ను పంటపై పిచికారీ చేసుకోవాలని పాలెం వ్యవసాయశాఖ డాట్‌సెంటర్ శాస్త్రవేత్త భరత్‌భూషణ్ సూచించారు. మంగళవారం రంగారెడ్డిగూడ, గుండ్లపొట్లపల్లి గ్రామాల్లో మొక్కజొన్న, పత్తి, వరి పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. మండల వ్యవసాయశాఖ అ. ధికారి ప్రదీప్‌కుమార్‌గౌడ్ పాల్గొన్నారు.

బెయిల్ మంజూరుపై హర్షం

భూత్పూర్/జడ్చర్ల: ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు సుప్రీంకోర్టు మంగళవారం బెయిల్ మంజూరు చేయడంపై బీఆర్‌ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. జడ్చర్లలోని అంబేడ్కర్ చౌరస్తాలో నాయకులు బాణాసంచా కాల్చారు. జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ యాదయ్య, ఇమ్ము, వెంకటేశ్, శ్రీను, సత్యం, శంకర్, పాల్గొన్నారు. భూత్పూర్‌లో మైనార్టీ సెల్ రాష్ట్ర నేత మహ్మద్ సాధిక్ హర్షం వ్యక్తం చేశారు.

క్రమబద్ధీకరించాలి

మహమ్మదాబాద్: కేజీబీవీ, గురుకులాల్లో పనిచేస్తున్న ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్, సంజీవ డిమాండ్ చేశఋూరు. మంగళవారం మండల కేంద్రంలోని కేజీబీవీని సందర్శించారు. ప్రభుత్వం హామీ మేరకు చర్యలు చేపట్టాలని కోరారు. ఉద్యోగుల విషయంలో లింగవివక్ష అరికట్టాలని అన్నారు. వివిధ అంశాలతో కూడిన కరపత్రం విడుదల చేశారు. సిబ్బంది పాల్గొన్నారు.

ఆస్తిపన్ను వసూలుపై దృష్టి పెట్టండి

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: ఆస్తిపన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మున్సిపల్ కమిషనర్ డి.మహేశ్వర్‌రెడ్డి ఆదేశించారు. మంగళవారం అధికారులు, సిబ్బందితో సమీక్షించారు. బకాయిదారులకు నోటీసులు అందజేయాలన్నారు. పట్టణంలోని అసెస్‌మెంట్ దారులందరూ సకాలంలో ఆస్తి పన్ను చెల్లించేలా అవగాహన కల్పించాలన్నారు. అలాగే మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌ల నుంచి అద్దె బకాయిపడిన వారి దుకాణాలను వెంటనే సీజ్ చేయాలని ఆదేశించారు. తక్షణమే లీజ్‌ను రద్దు చేసి క్రిమినల్ కేసులు పెట్టాలన్నారు.

నేడు క్విజ్ పోటీలు

స్టేషన్ మహబూబ్‌నగర్: ఇన్‌టాక్ మహబూబ్‌నగర్ చాప్టర్ ఆధ్వర్యంలో జాతీయ వారసత్వం క్విజ్ పోటీల్లో భాగంగా బుధవారం జిల్లా కేంద్రంలోని మోడల్ బేసిక్ ఉన్నత పాఠశాలలో.. అర్బన్ మండలస్థాయి క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు కన్వీనర్ డి.నాగేంద్రస్వామి మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అదే పాఠశాలలో మధ్యాహ్నం 1.30 గంటలకు జిల్లాస్థాయి పోటీలు ఉంటాయని తెలిపారు. డీఈఓ పాల్గొని బహుమతులు అందజేస్తారని వివరించారు.

మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకుందాం



మాట్లాడుతున్న సీఐ నాగార్జునగౌడ్

రాజాపూర్: వినాయకుడి విగ్రహం ఎంతపెద్దగా పెట్టామని కాకుండా.. ఎంత నిష్ఠ, భక్తితో వేడుకలు నిర్వహిస్తున్నామనే విషయంపై యువత దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని జడ్చర్ల రూరల్ సీఐ నాగార్జునగౌడ్ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ రవి అధ్యక్షతన నిర్వహించిన శాంతి కమిటీ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పర్యావరణాన్ని రక్షించుకునే దృష్ట్యా మట్టి గణపతి విగ్రహాలను పూజిద్దామని పిలుపునిచ్చారు. శాంతియుతంగా పండుగ నిర్వహించుకుందామన్నారు. ఎట్టి పరిస్థితుల్లో డీజేలు పెట్టవద్దన్నారు. సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు బచ్చిరెడ్డి, నరహరి, గోవర్ధన్‌రెడ్డి, కృష్ణయ్య, యాదయ్య, శ్రీను పాల్గొన్నారు.

అడ్డాకుల: వినాయక చవితి ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకుందామని ఎస్‌ఐ ఎం.శ్రీనివాస్ సూచించారు. మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం అన్ని గ్రామాల మండప నిర్వాహకులకు సూచనలు చేశారు.

సైబర్ మోసగాళ్ల వలలో చిక్కొద్దు

అడ్డాకుల: ఆన్‌లైన్ ద్వారా మొబైల్ ఫోన్లకు వచ్చే లింకులను అనవసరంగా ఓపెన్ చేయవద్దని, ఫోనకు వచ్చే ఓటీపీలను చెప్పి సైబర్ మోసగాళ్ల వలలో చిక్కొద్దని అడ్డాకుల ఎస్‌ఐ ఎం.శ్రీనివాస్ కోరారు. మండలంలోని శాఖాపూర్ గ్రామంలో మంగళవారం గ్రామస్తులకు అవగాహన కల్పించారు. యువకులు, చిన్న పిల్లలు ఆన్‌లైన్ గేమ్‌లు ఆడకుండా తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. యువకులు, పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు దృష్టి పెట్టాలని సూచించారు. అదేవిధంగా రోడ్డు నిబంధనలపై గ్రామస్తులు అవగాహన పెంచుకోవాలని వివరించారు.



మాట్లాడుతున్న ఎస్‌ఐ ఎం.శ్రీనివాస్

హెల్త్ సెంటర్ ఏర్పాటు చేయండి



దేవరకద్ర: చిన్నరాజమూర్‌లో ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ మంగళవారం హైదరాబాద్‌లో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు నాయకులు వినతి పత్రం అందజేశారు. వారిలో భరత్‌కుమార్, ప్రేమ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

రుణమాఫీ ఎత్తివేసేందుకే షరతులు

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): రైతులకు ఇచ్చే రూ. 2 లక్షల రుణమాఫీని ఎత్తివేసేందుకే ప్రభుత్వం లేనిపోని షరతులు పెడుతోందని సీపీఐ జిల్లా కార్యదర్శి బాలకిషన్ ఆరోపించారు. మంగళవారం కలెక్టరేట్ ఏఓ శంకర్‌కు వినతిపత్రం సమర్పించారు. సాకులు మాని అందరికీ రుణమాఫీ చేయాలని కోరారు. లేనిచో ఆందోళన తప్పదని హెచ్చరించారు. శంకర్‌నాయక్, కృష్ణయాదవ్, ప్రకాష్‌చారీ, మహేష్‌బాబు, శ్రీను, వెంకటయ్య పాల్గొన్నారు.



వినతిపత్రం ఇస్తున్న నాయకులు

జనరల్ ఆస్పత్రిలో అరుదైన శస్త్రచికిత్స

పాలమూరు: జిల్లా జనరల్ ఆస్పత్రిలో ఈఎన్‌టీ విభాగం వైద్య బృందం అరుదైన శస్త్రచికిత్స నిర్వహించింది. వివరాల్లోకి వెళ్తే.. నారాయణపేటకు చెందిన 60 ఏళ్ల రాంచందర్ కొన్ని రోజుల నుంచి కంటి లోపల ఉన్న అశ్రు గ్రంథిలో చీము పెరుకుపోయి.. కంట్లో నుంచి తరచూ నీరు కారుతుండడంతో ఇబ్బందులు పడ్డాడు. ఈ క్రమంలోనే జనరల్ ఆస్పత్రి ఈఎన్‌టీ విభాగం హెచ్‌ఓడీ సంపత్‌కుమార్ సింగ్‌ను సంప్రదించారు. ఆయన అన్ని రకాల పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ చేశారు. మంగళవారం ఆస్పత్రిలో శస్త్రచికిత్స నిర్వహించి ఉన్న చీమును తొలగించారు. పేదలు ఆస్పత్రి సేవలను వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఈఎన్‌టీ విభాగానికి రూ.25లక్షల విలువ చేసే పరికరాలు డోనేషన్ రూపంలో వచ్చాయని పేర్కొన్నారు. డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ వైష్ణవిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



దేవరకద్రలో ఉట్లు కొడుతున్న గోపాలకులు



కురుమూర్తిలో విగ్రహాల ఊరేగింపు

చిన్నచింతకుంట: కురుమూర్తి స్వామి ఆలయంలో మంగళవారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్వామి, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా తీసుక వచ్చి ఉట్ల కార్యక్రమం చేపట్టారు. ఈఓ మధనేశ్వరెడ్డి పాల్గొన్నారు.

దేవరకద్ర/అడ్డాకుల: మండల కేంద్రంలోని చెన్నకేశవస్వామి ఆలయం వద్ద ఉట్ల వేడుక ఘనంగా నిర్వహించారు. తెల్లవారు జామున శ్రీకృష్ణుని డోలారోహణం చేపట్టారు. మూసాపేట మండల కేంద్రంలో రత్నయ్య, శంకర్, నాగరాజు, రమేష్, రామాంజనేయులు, కుర్మయ్య, కర్రెప్ప పాల్గొన్నారు.



దేవరకద్రలో డోలారోహణం

అటెన్షన్ ప్లీజ్



ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్లు

అడ్డాకుల: మూసాపేట మండలం నందిపేటలో ఆంజనేయస్వామి ఆలయం ఎదుట విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ప్రమాదకరంగా ఉన్నాయి. ఇక్కడ దిమ్మెపై రెండు ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయగా వాటి వద్ద విద్యుత తీగలు కొంత కిందికి వేలాడుతున్నాయి. ఆలయం ముందే ఉండడం.. చుట్టూ రక్షణ కంచె లేకపోవడంతో ప్రమాదం పొంచి ఉంది. శుభకార్యాల సమయంలో రాత్రివేళ అనుకోని ఘటనలు జరిగితే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ట్రాన్స్‌ఫార్మర్లను కొంత దూరంలో ఏర్పాటు చేసి తీగలు కిందికి ఉండకుండా తగిన ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉంది.

సంప్రదించవలసిన అధికారి: వెంకటయ్య, విద్యుత్ శాఖ, ఏఈ, ముసాపేట
ఫోన్ నంబర్: 94913 55863

కరాటే టోర్నీలో విద్యార్థుల ప్రతిభ

మహబూబ్‌నగర్ క్రీడలు: హైదరాబాద్‌లో ఇటీవల టైగర్ షోటోకాన్ కరాటే అకాడమీ, డైనమిక్ షోటోకాన్ మార్షల్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో జరిగిన ఓపెన్ నేషనల్ కరాటే చాంపియన్‌షిప్‌లో.. జిల్లా కేంద్రానికి చెందిన డ్రాగన్ షోటోకాన్ కరాటే దూ ఇండియా విద్యార్థులు ప్రతిభచాటి పతకాలు సాధించినట్లు సీనియర్ కరాటే మాస్టర్ ఎస్‌కే. మోసీన్ తెలిపారు. ఈ పోటీల్లో వివిధ విభాగాల్లో సంయుక్త, ఫలక్, షాఫియ, ఆయేషా తస్లీం, గౌతం, మనోవికాస్, ఇబ్రహీం, మణీశ్వర్‌లు బంగారు పతకాలు సాధించారన్నారు. అదేవిధంగా ఆదిత్య, సాయిహర్ష, హర్షవర్ధన్ వెండి.. అఖిల్ రాథోడ్ కాంస్య పతకం సాధించినట్లు వివరించారు. విద్యార్థులను మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎంవీఎస్ కళాశాల మైదానంలో సన్మానించారు. డ్రాగన్ షోటోకాన్ కరాటేదూ స్పోర్ట్స్ ఫౌండర్ సాలంబిన్ ఉమర్, చీఫ్ ఎగ్జామినర్ అమ్రేష్ పాల్గొన్నారు.



విద్యార్థులతో కరాటే మాస్టర్ మోసీన్ తదితరులు

బీసీలకు పథకాలు వర్తింపజేయాలి

స్టేషన్ మహబూబ్‌నగర్: బీసీలకు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని కోరుతూ మంగళవారం .. హైదరాబాద్‌లో రాష్ట్ర బీసీ కార్పొరేషన్ చైర్మన్ శ్రీకాంత్‌గౌడ్‌కు మహబూబ్‌నగర్ పట్టణ కాంగ్రెస్ ఓబీసీసెల్ అధ్యక్షుడు బండి మల్లేష్ తదితరులు వినతిపత్రం అందజేశారు. గత ప్రభుత్వం బీసీల సంక్షేమాన్ని విస్మరించిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో బీసీలకు న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. జిల్లా బీసీ యువతకు స్వయం ఉపాధి కోసం రుణాలు మంజూరు చేయాలని కోరారు.

కార్పొరేషన్లకు అవకాశం కల్పించాలి

స్టేషన్ మహబూబ్‌నగర్: కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పెన్షన్ విధానంలో కార్పొరేషన్లకు అవకాశం కల్పించాలని అల్‌ఫైజ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు జహంగీర్‌బాబా మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ప్రధానమంత్రి కార్యాలయానికి గ్రీవెన్స్ ద్వారా వినతిపత్రం పంపినట్లు వివరించారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల 50 శాతం పెన్షన్‌ను రాష్ట్ర ప్రభుత్వ, కార్పొరేషన్ ఉద్యోగులకు కూడా వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశారు. దేశంలోని అన్ని కార్పొరేషన్ల ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానమైన సౌకర్యాలు కల్పించాలని కోరారు.

విద్యుదాఘాతంతో పాడిగేదె మృతి

గండీడ్: విద్యుదాఘాతంతో పాడిగేదె మృతిచెందిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా.. రంగారెడ్డిపల్లికి చెందిన కేశవులు పాడిగేదెలను పెంచుకుని కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలో సోమవారం రాత్రి కొట్టంలో పశువులను కట్టేసి ఎప్పటి లాగే ఇంటికి వెళ్లాడు. కాగా ఉదయం ఓ గేదె తాడు తెంపుకొని దగ్గర్లో ఉన్న పొలంలో మేత మేయడానికి వెళ్లింది. ఈ క్రమంలో అక్కడ ఉన్న విద్యుత్ తీగకు తగిలింది. షాక్ కొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందింది. కాగా పాలు పితకడానికి ఉదయం కొట్టం దగ్గరకు వెళ్లిన కేశవులు గేదె కనిపించకపోవడంతో వెతుక్కుంటూ వెళ్లగా.. ఓ పొలంలో మృతిచెంది కనిపించింది. దాని విలువ సుమారు రూ. 60వేలు ఉంటుందని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

భక్తిశ్రద్ధలతో హోమాలు



నవాబుపేట: మండల పరిధిలోని హాజిలాపూర్‌తండాలో మంగళవారం ప్రత్యేక హోమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆంజనేయస్వామి పూజలు చేశారు. బుధవారం తండాలో నూతన ఆలయం ప్రారంభం కాబోతున్న నేపథ్యంలో తండాలో పండుగ వాతావరణం నెలకొంది.

హాస్టల్‌లో వసతులపై ఆరా



నవాబుపేట: యన్మన్‌గండ్ల బీసీ బాలికల కళాశాల వసతి గృహాన్ని తహసీల్దార్ నాన్యనాయక్ తనిఖీ చేశారు. మంగళవారం ఐసీడీఎస్ అధికారులతో కలిసి అక్కడకు విచ్చేసిన ఆయన విద్యార్థులను అడిగి వివిధ విషయాలను తెలుసుకున్నారు. కాగా విద్యార్థులు సరైన వసతులు లేక ఇబ్బందులు పడుతున్నట్లు గుర్తించామన్నారు. ముఖ్యంగా దోమల బెడద వేధిస్తోందని విద్యార్థులు తెలిపినట్లు వివరించారు. తో ఇబ్బందులు పడుతున్నట్లు ఆయన తెలిపారు. తన సొంత ఖర్చులతో దోమల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టినట్లు వివరించారు. అదేవిధంగా సమస్యలపై సమగ్ర సమాచారంతో కలెక్టర్‌కు నివేదిక ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఐసీడీఎస్ సిబ్బంది రాజరాజేశ్వరి తదితరులు ఉన్నారు.

ప్రధాన కార్యదర్శిగా యాదయ్య

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కానుగడ్డ యాదయ్య నియమితులయ్యారు. మంగళవారం హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ప్రస్తుతం ఆయన ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి వైస్ చైర్మన్ వెంకటేశ్వర్లు, శ్యాం పైల్వాన్, మహమ్మద్‌వాజీద్, అలీ, అల్తాఫ్ పాల్గొన్నారు.

బాధ్యులను కఠినంగా శిక్షించాలి

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: పశ్చిమ బెంగాల్ ఘటనలో బాధ్యులను కఠినంగా శిక్షించాలని ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు. విషయంలో నిర్లక్ష్యం వహించారంటూ బెంగాల్ సీఎం మమతాబెనర్జీ దిష్టి బొమ్మను మంగళవారం దహనం చేశారు. జిల్లా కన్వీనర్ సతీష్, శివకుమార్, శివసాగర్, వరుణ్, జయంత్ తదితరులు పాల్గొన్నారు.